e ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G) , రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు



జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్: 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ సోమవారం 20-10-2025 సంపుటి : 1 సంచిక :124 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

## 25 వేల మరణాలను అడ్డుకున్నా'



కరేబియన్‌లో అమెరికా జరిపిన సైనిక దాడిలో ఒక భారీ మాదకద్రవ్యాల జలాంతర్గామి ధ్వంసమైందని, ఈ దాడిలో ఇద్దరు నార్కో ఉగ్రవాదులను హతం చేశామని, మరో ఇద్దరిని సజీవంగా పట్టుకున్నామని తెలిపారు.

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు సంచలన ప్రకటన చేశారు. ఇటీవల కరేబియన్‌లో అమెరికా జరిపిన సైనిక దాడిలో ఒక మిగతా 2లో

## 'ఆధార్' నమూనాతో 'బ్రిట్ కార్డ్'



ఇటీవలే భారత్‌లోని ముంబైలో పర్యటించిన బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఇక్కడి ఆధార్ డిజిటల్ బయోమెట్రిక్ ఐడీ వ్యవస్థను భారీ విజయంగా అభివర్ణించారు

లండన్: ఇటీవలే భారత్‌లోని ముంబైలో పర్యటించిన బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ఇక్కడి ఆధార్ డిజిటల్ బయోమెట్రిక్ ఐడీ వ్యవస్థను భారీ విజయంగా అభివర్ణించారు. యూకే రూపొందిస్తున్న ప్రణాళికాబద్ధ డిజిటల్ గుర్తింపు కార్యక్రమం 'బ్రిట్ కార్డ్'కు మిగతా 2లో

## నయా నరకాసురులకు
## గుణపాఠం చెప్పాలి

'నయా నరకాసురుల'ను ప్రజలు ఓడించారంటూ పవన్ కీలక వ్యాఖ్యలు
ఓటమి అక్కసుతో కొందరు ప్రజల మధ్య చిచ్చు పెట్టే యత్నం చేస్తున్నారని ఆరోపణ
అలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపు
మహిళలు సత్యభామ స్ఫూర్తిని అందుకోవాలని సూచన
పర్యావరణహితంగా, సురక్షితంగా పండుగ జరుపుకోవాలని విజ్ఞప్తి



దీప కాంతులతో శోభాయమానంగా... సంప్రదాయబద్ధంగా నిర్వహించుకొనే పండగ దీపావళి అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు.మన భారతదేశంలో చేసుకొనే ప్రతీ పండగకీ ఒక పరమార్థం ఉందని, మనకు జీవన శైలిని నేర్పుతుందని ఆయన తెలిపారు. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటామన్నారు. దీపావళి స్ఫూర్తితో నయా నరకాసురులను ప్రజాస్వామ్య యుద్ధంలో ప్రజలందరూ కలిసి ఓడించారని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. మిగతా 2లో

పవన్‌తో కలిసి 15 ఏళ్లు రాష్ట్రాన్ని పాలించడమే లక్ష్యం అంటూ వ్యాఖ్యలుస

గూగుల్ ఎంత ముఖ్యమో.. ఎంఎస్ఎంఈలు కూడా అంతే ముఖ్యమని స్పష్టీకరణ

రాష్ట్రానికి 'గూగుల్ ఏఐ డేటా సెంటర్' రావడం వెనుక కేంద్ర ప్రభుత్వ సహకారం ఎంతో ఉందని, సాక్షాత్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జోక్యంతోనే ఇది సాధ్యమైందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు.

తాను గూగుల్ సంస్థను ఆంధ్రప్రదేశ్‌కు రావాలని కోరినప్పుడు, కేంద్ర చట్టాల్లో కొన్ని సవరణలు అవసరమని వారు చెప్పారని గుర్తుచేశారు.

ఆ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్ ద్వారా ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో మాట్లాడి ఆ చట్టాలను సవరించేలా చేశారని లోకేశ్ వివరించారు.

ఈ కేంద్ర ప్రభుత్వ చొరవతోనే గూగుల్ లాంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థ ఏపీకి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు

ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ ప్రాంగణంలోని బ్రూవర్స్ పెవిలియన్ నోబుల్ డైనింగ్ రూమ్‌లో ఏపీఎన్ఆర్టీ ఆధ్వర్యంలో జరిగిన ఆస్ట్రేలియా తెలుగు డయాస్పోరా సమావేశానికి మంత్రి లోకేశ్ ని ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

కేవలం గూగుల్ మాత్రమే కాకుండా, కొప్పర్తి నోడ్, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్, ఎన్టీపీసీ గ్రీన్ ప్రాజెక్ట్, నక్కపల్లి ఫార్మాసిటీ వంటి అనేక కీలక ప్రాజెక్టులు కూడా కేంద్ర ప్రభుత్వ తోడ్పాటుతోనే రాష్ట్రంలో రూపుదిద్దుకుంటున్నాయని ఆయన తెలిపారు.

## ఆ ఒక్క ఫోన్ కాల్‌తోనే
## ఏపీకి గూగుల్

ఆస్ట్రేలియాలో నారా లోకేశ్ పర్యటన
సిడ్నీలో తెలుగు డయాస్పొరాతో సమావేశం
ఏపీకి గూగుల్ సిటీ రావడం వెనుక కేంద్రం సహకారం ఉంది
ప్రధాని జోక్యంతో గూగుల్ కోసం చట్ట సవరణ



"మీరు మీ కంపెనీలలో రాష్ట్రం గురించి మాట్లాడితే, నా కన్నా మార్కెటింగ్ సులభంగా జరుగుతుంది. ఏదైనా కంపెనీ భారత్‌లో పెట్టుబడులు పెట్టాలనుకుంటే మా దృష్టికి తీసుకురండి, ఆ డీల్ పూర్తి చేసే బాధ్యత మేం తీసుకుంటాం" అని ఆయన భరోసా ఇచ్చారు.

రాష్ట్రానికి 'గూగుల్ ఏఐ డేటా సెంటర్' రావడం వెనుక కేంద్ర ప్రభుత్వ సహకారం ఎంతో ఉందని, సాక్షాత్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జోక్యంతోనే ఇది సాధ్యమైందని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. తాను గూగుల్ సంస్థను ఆంధ్రప్రదేశ్‌కు రావాలని కోరినప్పుడు, కేంద్ర చట్టాల్లో కొన్ని సవరణలు అవసరమని వారు చెప్పారని గుర్తుచేశారు. మిగతా 2లో

## నాడు అరచేతిలో వైకుంఠం.. నేడు మోసం




- చంద్రబాబుపై వైఎస్సార్‌సీపీ నేతలు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మేరుగ నాగార్జున ధ్వజం
- అధికారంలోకి వచ్చిన దాదాపు ఏడాదిన్నర తర్వాత ఉద్యోగులకు కేవలం ఒకే ఒక్క డీఏ ప్రకటించి, ఆర్భాటంగా ప్రచారం చేసుకోవడం ఒక్క చంద్రబాబుకే చెల్లిందని మాజీ మంత్రులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మేరుగ నాగార్జున మండిపడ్డారు.
- ఎన్నికలకు ముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీలు ఏమిటి.. ఇప్పుడు మీరు చేస్తున్నదేమిటని నిలదీశారు.

## వాళ్లకు చుక్కలు చూపిస్తాం



- కల్తీ మద్యంలో సూత్రధారులు, పాత్రధారులందరికీ చుక్కలు చూపిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.
- మద్య నిషేధం చేశాకే 2024లో ఓట్లు అడుగుతామని.. కల్తీ మద్యం అమ్మిన నీచ చరిత్ర వైసీపీదని మండిపడ్డారు.
- పేర్ని నానికి మతి చెడి ఏం మాట్లాడుతున్నాడో తెలియడం లేదని విమర్శించారు. మిగతా 2లో

## రాష్ట్రంలో గాలి కాలుష్యం

వర్మ గురించి నేను అలా అనలేదు

ఎన్డీఏలో విభేదాల్లేవన్న మంత్రి నారాయణ
తన మాటలు వక్రీకరించారన్న మంత్రి నారాయణ
పిఠాపురం టీడీపీ మాజీ ఎమ్మెల్యే వర్మతో కలిసి విశాఖలో పర్యటించిన మంత్రి నారాయణ



గాలి కాలుష్యం వల్ల ప్రతి ఏటా ప్రపంచంలో 70 లక్షల మంది చనిపోతున్నారని మంత్రి నారాయణ అన్నారు. విజయవాడ న్యూ ఆర్టీసీ కాలనీలో మిగతా 2లో

## పథకాల లబ్ధిదారులను తగ్గించాలనేది చంద్రబాబు లక్ష్యం

దివ్యాంగులపై మానవత్వం లేదా బాబూ?

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అధ్యక్షతన పార్టీ దివ్యాంగుల విభాగం రాష్ట్ర కమిటీ, అన్ని జిల్లాల అధ్యక్షుల ఆత్మీయ సమావేశం జరిగింది.

దివ్యాంగులకు సంబంధించిన ప్రతి సమస్యపై వైఎస్ జగన్ క్షుణ్ణంగా తెలుసుకుంటూనే ఉన్నారు.



వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అధ్యక్షతన మిగతా 2లో

## ప్రజల కోసం పనిచేయండి.. ప్రభుత్వ ఆశయం నెరవేర్చండి



- బీహార్ ఓటమిని ప్రధాని మోదీ ముందే అంగీకరించారు.. పొంగులేటి సంచలన వ్యాఖ్యలు
- బీహార్ ఎన్నికల్లో మహాగట్బంధన్‌దే విజయం
- నితీశ్ కుమార్ పాలన అన్ని రంగాల్లో విఫలం

దశాబ్దాల తరబడి తీవ్ర అసంతృప్తితో ఉన్న తెలంగాణ రైతాంగానికి లైసెన్స్‌డ్ సర్వేయర్ల నియామకం రూపంలో రాష్ట్ర ప్రభుత్వం దీపావళి కానుకను అందించిందని మిగతా 2లో

కాంగ్రెస్ ప్రభుత్వంలో సురేఖ ని అక్క కూడా సంతోషంగా లేదు.. కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

తెలంగాణ ఉజ్వల ప్రగతికి సజీవ తార్కాణం కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్: కేటీఆర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ డెవలప్మెంట్ కోసం కాంగ్రెస్‌లో చేరినట్టు చెబుతున్నారని ఎవరి డెవలప్మెంట్ కోసం వెళ్లాడని ప్రశ్నించారు.

మరో రెండేళ్లలో తమ ప్రభుత్వం వస్తుందని అప్పుడు అన్నీ బయటకు వస్తాయని హెచ్చరించారు.

ఒకసారి అడ్డమారి గుడ్డిదెబ్బకు గెలిస్తే ఇంతలా ఎగిరితేట ఎలా అని ప్రశ్నించారు.


మరోసారి కేసీఆర్ తెలంగాణకు సీఎం అవుతాడని, పాలన పట్టాలెక్కుతుందని ధీమా వ్యక్తం చేశారు.

రేవంత్ సర్కార్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు కురిపించారు.

## మా ప్రభుత్వం వచ్చాక
## బెండు తీస్తాం

కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ మొదటి దెబ్బ అక్కడే కొట్టబోతుంది: కేటీఆర్
పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టుకు వెళ్తాం: కేటీఆర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పార్టీ కార్యక్రమంలో మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మిగతా 2లో



రాష్ట్రంలో రైతులు సంతోషంగా లేరని యూరియా దొరకడం లేదని, కరెంట్ రావడంలేదని, రైతుబంధు రావడం లేదని విమర్శించారు.సిరిసిల్ల జిల్లా కేంద్రం అయిన తరవాత భూముల ధరలు కూడా పెరిగాయని కానీ ఇప్పుడు మళ్లీ పడిపోయానని అన్నారు.

## మంత్రి కుమార్తె ఏకంగా సీఎంపైనే ఆరోపణలు చేస్తే వివరణ ఎందుకు ఇవ్వలేదు?



- సిట్టింగ్ మంత్రి కూతురు ఏకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆరోపణలు చేస్తే ఎందుకు వివరణ ఇవ్వలేదని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు.
- ఆరోపణలపై వివరణ ఇవ్వాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డికి ఉందన్నారు.

హైదరాబాద్: సిట్టింగ్ మంత్రి కూతురు ఏకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆరోపణలు చేస్తే ఎందుకు వివరణ ఇవ్వలేదని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. ఆరోపణలపై మిగతా 2లో

## 25 వేల మరణాలను అడ్డుకున్నా'

భారీ మాదకద్రవ్యాల జలాంతర్గామి ధ్వంసమైందని, ఈ దాడిలో ఇద్దరు నార్కో ఉగ్రవాదులను హతం చేశామని, మరో ఇద్దరిని సజీవంగా పట్టుకున్నామని తెలిపారు. ఈ దాడికి సంబంధించిన వీడియోను కూడా ఆయన షేర్ చేశారు. అధ్యక్షుడు ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో పోస్ట్ చేసిన ఒక ప్రకటనలో.. 'ఆ జలాంతర్గామిలో అధికంగా ఫెంటానిల్ తదితర మాదకద్రవ్యాలు ఉన్నాయని, అది నార్కోట్రాఫికింగ్ ట్రాన్సిట్ రూట్ ద్వారా అమెరికా వైపు వస్తున్నదని, దానిని అడ్డగించడం ద్వారా 25 వేల అమెరికన్ల మరణాలను నిరోధించగలిగానని' ట్రంప్ పేర్కొన్నారు.తన సోషల్ మీడియా పోస్టులో ట్రంప్.. 'ఒక భారీ మాదకద్రవ్యాల జలాంతర్గామిని నాశనం చేయడమనేది నాకు లభించిన గొప్ప గౌరవం. ఓడలో అధికంగా ఫెంటానిల్ ఉందని యూఎస్ ఇంటెలిజెన్స్ నిర్ధారించింది. ఆ జలాంతర్గామిలో నలుగురు నార్కోటెర్రరిస్టులు ఉన్నారు. వారిలో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. సజీవంగా ఉన్న ఇద్దరు ఉగ్రవాదులను వారి స్వదేశాలైన ఈక్వెడార్, కొలంబియాకు విచారణ కోసం తిరిగి పంపుతున్నారు' అని పేర్కొన్నారు.ఈ దాడి తర్వాత అమెరికా నావికాదళం ఇద్దరు ఉగ్రవాదులను ప్రాణాలతో పట్టుకుందని, వారిని ఒక అమెరికన్ యుద్ధనౌకలో ఉంచిందని ఫాక్స్ న్యూస్ ధృవీకరించింది. కాగా గత నెలలో కరేబియన్‌లో యుద్ధ కార్యకలాపాలు ప్రారంభమైనప్పటి నుండి అమెరికా అనుమానిత మాదకద్రవ్యాల అక్రమ రవాణా నౌకలను అడ్డగించడం ఇది ఆరోసారి. మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు గట్టి దెబ్బ తగిలిందని చెబుతున్న అమెరికా అధికారులు.. ఈ దాడుల్లో హతమైన 27 మంది మాదకద్రవ్యాల స్మగ్లర్లే అని ధృవీకరించే ఎటువంటి ఆధారాలను మీడియాకు అందించలేదు. ఈ రీతిలో అంతమొందించడం చట్టవిరుద్ధమని నిపుణులు వాదిస్తున్నారు.

## 'ఆధార్' నమూనాతో 'బ్రిట్ కార్డ్'

దీనిని ఒక నమూనాగా పరిగణిస్తున్నామన్నారు.ఆధార్ కార్డు ప్రజా సంక్షేమం, సేవలకు బయోమెట్రిక్ డేటాను ఉపయోగిస్తుండగా, యూకే పథకం మరోలా ఉపయుక్తం కానుంది. అక్రమ వలసలను అరికట్టే దిశగా యూకే 'బ్రిట్ కార్డ్'ను తీసుకురానుంది. అయితే దీనిపై యూకేలో ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తన రెండు రోజుల ముంబై పర్యటనలో ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు, ఆధార్ రూపకల్పనలో సహకారం అందించిన నందన్ నీలేకనితో పాటు పలువురితో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా భారతదేశంలో అమలవుతున్న డిజిటల్ ఐడీ కార్యక్రమం అమలు, ప్రభావంపై చర్చించారు. 15 ఏళ్ల క్రితం ప్రారంభమైన ఆధార్.. దేశంలోని ప్రజలందరికీ కీలకమైన గుర్తింపు కార్డుగా మారింది. బ్యాంకింగ్, సంక్షేమం తదితర సేవలకు ఆధారంగా మారింది. ఈ వ్యవస్థ భారత ఆర్థిక వ్యవస్థకు పరిపాలనా ఖర్చులను ఆదా చేయడంలో కీలకంగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఆదార్‌లోని లోతుపాతులపై చర్చించిన బ్రిటన్ ప్రధాని స్టార్మర్.. బ్రిట్ కార్డు దీనికి భిన్నమైన డిజైన్‌తో ఉంటుందని, బయోమెట్రిక్ డేటాను సేకరించదని తెలిపారని 'ది గార్డియన్' పేర్కొంది. కాగా బ్రిట్ కార్డ్ కోసం యూకే ప్రభుత్వం ఇంకా ఏ ప్రైవేట్ టెక్నాలజీ ప్రొవైడర్లతోనూ భాగస్వామ్యం కాలేదని సమాచారం. బ్రిట్ కార్డు ప్రజల గోప్యతకు భంగం కలిగిస్తుందని ప్రతిపక్ష పార్టీలు, కొందరు లేబర్ పార్టీ ఎంపీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## నాడు అరచేతిలో వైకుంఠం.. నేడు మోసం

తాడేపల్లి: అధికారంలోకి వచ్చిన దాదాపు ఏడాదిన్నర తర్వాత ఉద్యోగులకు కేవలం ఒకే ఒక్క డీఏ ప్రకటించి, ఆర్భాటంగా ప్రచారం చేసుకోవడం ఒక్క చంద్రబాబుకే చెల్లిందని మాజీ మంత్రులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, మేరుగ నాగార్జున మండిపడ్డారు. ఎన్నికలకు ముందు ఉద్యోగులకు ఇచ్చిన హామీలు ఏమిటి.. ఇప్పుడు మీరు చేస్తున్నదేమిటని నిలదీశారు. తీపి తీపి మాటలతో అరచేతిలో నాడు వైకుంఠం చూపి, తీరా ఇప్పుడు వారిని మోసం చేయడం దుర్మార్గం అని ధ్వజమెత్తారు. ఇందుకేనా మీరు అధికారంలోకి వచ్చిందని నిలదీశారు.ఉద్యోగులను నిలువునా ముంచారన్నారు. కేబినెట్ సమావేశాల్లో మీ శ్రద్ధ అంతా భూ పందేరం మీద తప్ప, ప్రజల మీద, ఉద్యోగస్తుల మీద ఇసుమంత కూడా లేదున్నారు. 'అప్పుడైనా, ఇప్పుడైనా, ఎప్పుడైనా ప్రజల మీద, ఉద్యోగుల మీద మీకున్నది కపట ప్రేమే. వారిని నమ్మించి వెన్నుపోటు పొడవటం, మీకు అలవాటే. ఉద్యోగులకు మీరిచ్చిన హామీలు ఏమిటో ఒక్కసారి మీ మేనిఫెస్టో చూడండి. అందులో ఒక్కటైనా నెరవేర్చారా? అధికారంలోకి వచ్చిన వెంటనే ఐఆర్ అన్నారు. మరి ఇచ్చారా? మెరుగైన పీఆర్సీ అంటూ ఊదరగొట్టారు. మరి ఆ సంగతి ఏమైంది? మేము నియమించిన పీఆర్సీ చైర్మన్‌ను వెళ్లగొట్టారు. ఆ తర్వాత కొత్తగా ఎవ్వరినీ నియమించ లేదు.సీపీఎస్, జీపీఎస్ రెండింటినీ సమీక్షించి ఆమోదయోగ్యమైన పరిష్కారం అంటూ ఎన్నికల ముందు కబుర్లు చెప్పారు. కానీ, వాటిపై ఒక్కసారి కూడా సమీక్షించలేదు. బకాయిలు, పెండింగ్ డీఏలు, జీపీఎఫ్, ఏపీజీఎల్ఐ, మెడికల్ రీయింబర్స్‌మెంట్ మాటెత్తడం లేదు. మొత్తంగా రూ.31 వేల కోట్లు బకాయి పడ్డారు. ఇప్పుడు ప్రకటించిన డీఏను గత ఏడాది జనవరి 1 నుంచి ఇవ్వాలి. మరి ఆ బకాయిల చెల్లింపుపై మీ నోటి నుంచి ఏ మాటా రాలేదు. ఇది మరో మోసం. వలంటీర్ల జీతాలు రూ.5 వేల నుంచి రూ.10 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి, ఏకంగా వారి పొట్టకొట్టి రోడ్డు మీద పడేశారు. ఆర్టీసీలో పని చేస్తున్న దాదాపు 52 వేల మందిని ప్రభుత్వ ఉద్యోగులుగా రెగ్యులరైజ్ చేయడాన్ని తప్పున్నట్లు మాట్లాడటం దారుణం' అని మండిపడుతూ శనివారం వారు ఓ ప్రకటన విడుదల చేశారు.

## వాళ్లకు చుక్కలు చూపిస్తాం

కల్తీ మద్యంలో సూత్రధారులు, పాత్రధారులందరికీ చుక్కలు చూపిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు.మద్య నిషేధం చేశాకే 2024లో ఓట్లు అడుగుతామని.. కల్తీ మద్యం అమ్మిన నీచ చరిత్ర వైసీపీదని మండిపడ్డారు. పేర్ని నానికి మతి చెడి ఏం మాట్లాడుతున్నాడో తెలియడం లేదని విమర్శించారు. రూ.99 బ్రాండ్లు నిలిపివేశామనడం పేర్ని నాని అజ్ఞానానికి నిదర్శనమన్నారు. డిజిటల్ పేమెంట్లు ఎవరి హయాంలో లేకుండా చేశారో ప్రజల్ని అడిగితే చెబుతారన్నారు. ఇండెంట్ ప్రకారమే మద్యం సరఫరా చేస్తారనే కనీస జ్ఞానం లేదా నానీ? అని ప్రశ్నించారు. గత ఐదేళ్లు కల్తీ మద్యాన్ని అమ్మిందెవరో ప్రజలు గుర్తించే మిమ్మల్ని తరిమికొట్టారని మంత్రి కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు.మొలకలచెరువు, ఇబ్రహీంపట్నం ఘటనల విచారణ పారదర్శకంగా జరుగుతోందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. సిట్ విచారణను కూడా తప్పుదోవ పట్టించేలా వైసీపీ సోషల్ మీడియా కుట్ర చేస్తోందని చెప్పారు. వైసీపీ ప్రోత్సాహంతోనే కల్తీ మద్యం తయారు చేసినట్లు జనార్ధనరావు అంగీకరించారని గుర్తు చేశారు.

## మంత్రి కుమార్తె ఏకంగా సీఎంపైనే ఆరోపణలు చేస్తే వివరణ ఎందుకు ఇవ్వలేదు?

వివరణ ఇవ్వాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డికి ఉందన్నారు. ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడే ఈ సెటిల్‌మెంట్‌లో కూర్చున్నాడంటే కచ్చితంగా రేవంత్ రెడ్డికి ఇందులో హస్తం ఉంటుందని చెప్పారు. ఏ సిమెంట్ కంపెనీ డైరెక్టర్‌ను బెదిరించారో అతని స్టేట్మెంట్ పోలీసులు తీసుకున్నారా, ఒక వేళ తీసుకుంటే అది ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. నిందితుడు మంత్రి కొండా సురేఖ ఇంట్లో ఎందుకు ఉన్నాడని, అతని ఎందుకు ఆశ్రయం ఇవ్వడం సరైనదేనా అని ప్రశ్నించారు. నిందితుడిని మంత్రి తన కారులో తీసుకెళ్తే పోలీసులు చర్యలు తీసుకోరా అన్నారు. ఈ అంశంలో అసలేం జరిగింది, ఎక్కడ సెటిల్‌మెంట్ జరిగిందన్నారు. టేబుల్‌పై గన్ పెట్టి బెదిరించారని, ముఖ్యమంత్రే స్వయంగా తుపాకీ ఇచ్చారని చెబుతున్నారని, ఈ గన్ కల్చర్ ఎక్కడి నుంచి వచ్చిందని, ఎందుకు ప్రోత్సహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మహిళా నేతలతో కలిసి తెలంగాణ భవన్‌లో సబితా ఇంద్రారెడ్డి మీడియాతో మాట్లాడారు. 'మిస్ వరల్డ్ పోటీల్లో మహిళకు అన్యాయం జరిగితే దానిపై క్లారిటీ లేదు.సీఎం సొంత నియోజకవర్గంలో మహిళా జర్నలిస్టులపై కేసులు పెట్టారు. నిండు సభలో మహిళా ఎమ్మెల్యేలను సీఎం అవమానించారు. తాజాగా మాగంటి సునీతపై మంత్రులు అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణం. క్యాబినెట్ మంత్రి ఇంటిపైకి పోలీసులు వెళ్లారు. రాష్ట్రంలో మహిళల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి ఇది నిదర్శనం. నాడు కేసీఆర్ హయాంలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందాయి.

## ప్రజల కోసం పనిచేయండి.. ప్రభుత్వ ఆశయం నెరవేర్చండి

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శిల్పకళావేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరై శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్స్‌లు పంపిణీ చేసిన కార్యక్రమానికి మంత్రి పొంగులేటి అధ్యక్షత వహించి ప్రసంగించారు. గత ప్రభుత్వం ధరణి పేరిట చేసిన తప్పులను తమ ప్రభుత్వం సరిదిద్దే కార్యక్రమాన్ని చేపట్టిందని ఇందులో భాగంగా 3456 మందికి లైసెన్స్‌లు మంజూరు చేశామని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు నిరుద్యోగ యువతను దృష్టిలోపెట్టుకొని రెవెన్యూలో భాగమైన సర్వే వ్యవస్థను పటిష్టం చేసేందుకు ఆలోచించి దరఖాస్తులను ఆహ్వానించామన్నారు. దీనికి పదివేల మంది దరఖాస్తు చేసుకోగా ఏడువేల మందికి శిక్షణ ఇచ్చామని, వీరిలో 3456 మంది క్షేత్రస్థాయిలో తర్ఫీదు పొంది ఎంపికయ్యారని, వీరికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా లైసెన్స్‌లు అందజేస్తున్నామని తెలిపారు.

## 'లై డిటెక్టర్ టెస్టుకు సిద్ధం.. ఎక్కడికి రమ్మన్నా వస్తా'

హైదరాబాద్: నకిలీ మద్యం, నకిలీ సారాలో చంద్రబాబు సర్కార్ మునిగిపోయిందని విమర్శించారు వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్. ఫేక్ ప్రభుత్వం,. ఫేక్ బాబు, ఫేక్ లోకేష్.. కట్టు కథలు, పచ్చి అబద్ధాలు ఇవే టీడీపీ ప్రభుత్వం చేస్తుందని ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన జోగి రమేష్.. చంద్రబాబు నేతృత్వంలోని ఏపీ ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. 'బాబు చేసిన కల్తీని వైఎస్సార్‌సీపీపై రుద్దే యత్నం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారం కోసం చేసే ఐవీఆర్ఎస్ కాల్స్ ను నకిలీ మద్యం కోసం టీడీపీ వాడుతుంది. నకిలీ మద్యం ఎక్కడ తయారయింది... ఎక్కడకు సరఫరా అయిందో ఎందుకు ఎంక్వరీ చేయడం లేదు.డైవర్షన్ కోసం చంద్రబాబు ప్రభుత్వం మాపై విమర్శలు చేస్తుంది. అద్దెపల్లి జనార్ధన్‌కు రెడ్ కార్పెట్ వేసింది టీడీపీ ప్రభుత్వమే. అద్దెపల్లి జనార్ధన్, టీడీపీ కుమ్మక్కయ్యాయి. ఏ విచారణకైనా సిద్ధమని చెప్పినా ప్రభుత్వం నంచి స్పందనలేదు. జైలుకు పంపించి రాక్షసానందం పొందడం బాబుకు అలవాటు. దమ్ముంటే నాకు లై డిటెక్టర్ టెస్ట్ చేయండి. ప్రభుత్వం ఎక్కడికి రమ్మన్నా.. వస్తా. ఏపీలో మంచినీటి కుళాయిల కన్నా.. బెల్ట్ షాపులే ఎక్కువ. నారా వారి సారా పాలనను డోర్ డెలివరీ చేస్తున్నారు' అని మండిపడ్డారు.

# ఆ ఒక్క ఫోన్ కాల్‌తోనే ఏపీకి గూగుల్

ఆ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ఫోన్ ద్వారా ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో మాట్లాడి ఆ చట్టాలను సవరించేలా చేశారని లోకేశ్ వివరించారు. ఈ కేంద్ర ప్రభుత్వ చొరవతోనే గూగుల్ లాంటి ప్రపంచ ప్రఖ్యాత సంస్థ ఏపీకి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు.ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ ప్రాంగణంలోని బ్రూవర్స్ పెవిలియన్ నోబుల్ డైనింగ్ రూమ్‌లో ఏపీఎన్ఆర్టీ ఆధ్వర్యంలో జరిగిన ఆస్ట్రేలియా తెలుగు డయాస్పోరా సమావేశానికి మంత్రి లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు కీలక విషయాలను పంచుకున్నారు.

### కేంద్ర సహకారంతోనే రాష్ట్ర ప్రగతి

కేవలం గూగుల్ మాత్రమే కాకుండా, కొప్పర్తి నోడ్, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ నోడ్, ఎన్టీపీసీ గ్రీన్ ప్రాజెక్ట్, నక్కపల్లి ఫార్మాసిటీ వంటి అనేక కీలక ప్రాజెక్టులు కూడా కేంద్ర ప్రభుత్వ తోడ్పాటుతోనే రాష్ట్రంలో రూపుదిద్దుకుంటున్నాయని ఆయన తెలిపారు. ఆర్సెల్లర్ మిట్టల్ ప్రాజెక్ట్ విషయంలోనూ కేంద్రం ఇలాగే సహకరించిందని, ఒక్క జూమ్ కాల్ ద్వారా దేశంలోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను అనకాపల్లికి తీసుకురాగలిగామని అన్నారు. తనకు గూగుల్ వంటి పెద్ద సంస్థలు ఎంత ముఖ్యమో, మధ్యతరహా, చిన్న తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈ) కూడా అంతే ముఖ్యమని లోకేశ్ స్పష్టం చేశారు.

### పవన్‌తో కలిసి 15 ఏళ్ల ప్రయాణం

జనసేన అధినేత పవన్ కల్యాణ్‌తో తమ పొత్తు ఎంతో స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతోందని లోకేశ్ పేర్కొన్నారు. పొత్తుల్లో చిన్న చిన్న సమస్యలు సహజమే అయినా, రాబోయే 15 ఏళ్ల పాటు కలిసికట్టుగా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించాలన్నదే తమ ఉమ్మడి లక్ష్యమని పవన్ పదేపదే చెబుతున్నారని గుర్తుచేశారు. గత ఐదేళ్ల పాలనలో పీపీఏలు, ప్రాజెక్టులను రద్దు చేయడం వల్ల రాష్ట్రం, దేశం తీవ్రంగా నష్టపోయాయని, ఆ చేదు అనుభవం పునరావృతం కాకుండా చంద్రబాబు, పవన్ కల్యాణ్ రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని నంబర్ 1 స్థానంలో నిలపడమే తమ ఏకైక అజెండా అని, తెలుగువారు మళ్లీ గర్వంగా తలెత్తుకునే రోజులు తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు.

### ప్రవాసాంధ్రులే మన బ్రాండ్ అంబాసిడర్లు

విదేశాల్లో స్థిరపడిన తెలుగువారంతా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని లోకేశ్ పిలుపునిచ్చారు. "మీరు మీ కంపెనీలలో రాష్ట్రం గురించి మాట్లాడితే, నా కన్నా మార్కెటింగ్ సులభంగా జరుగుతుంది. ఏదైనా కంపెనీ భారత్‌లో పెట్టుబడులు పెట్టాలనుకుంటే మా దృష్టికి తీసుకురండి, ఆ డీల్ పూర్తి చేసే బాధ్యత మేం తీసుకుంటాం" అని ఆయన భరోసా ఇచ్చారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని, ఏపీని 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంలో పాలుపంచుకోవాలని కోరారు. ప్రవాసాంధ్రుల పెట్టుబడులకు మద్దతుగా ఏపీఎన్ఆర్టీలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి, దానిని ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డుకు అనుసంధానం చేస్తామని హామీ ఇచ్చారు.ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో ఉన్న తెలుగువారికి, ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థులకు ఏపీఎన్ఆర్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని లోకేశ్ తెలిపారు. అనంతరం ప్రవాసాంధ్రులు అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. ఈ కార్యక్రమంలో సిడ్నీలోని భారత కాన్సులేట్ జనరల్ డాక్టర్ ఎస్. జానకి రామన్, ఏపీఎన్ఆర్టీఎస్ ప్రెసిడెంట్ డాక్టర్ వేమూరి రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్ యువతకు ఉపాధి, నైపుణ్య రంగాల్లో కొత్త అవకాశాలు సృష్టించడమే లక్ష్యంగా నారా లోకేశ్ ఆస్ట్రేలియా పర్యటనకు బయల్దేరారు. 'స్పెషల్ విజిటర్స్ ప్రోగ్రాం'లో భాగంగా ఏడు రోజుల పాటు ఈ పర్యటన కొనసాగనుంది. ఈ పర్యటన ద్వారా రాష్ట్రానికి కొన్ని ఆస్ట్రేలియన్ కంపెనీల పెట్టుబడులను తీసుకురాగలిగితే, అదే మన ప్రజలకు ఉత్తమమైన దీపావళి కానుక అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్వీట్ చేశారు."ఆంధ్రప్రదేశ్ యువత భవిష్యత్తు, రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా నేను ఈ రోజు ఆస్ట్రేలియా పర్యటనకు బయల్దేరాను. 'స్పెషల్ విజిటర్స్ ప్రోగ్రామ్' కింద ఏడు రోజుల పాటు ఇక్కడ పర్యటించనున్నాను. ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం మన యువతకు అంతర్జాతీయ స్థాయిలో కొత్త అవకాశాల ద్వారాలు తెరవడమే.ఇందులో భాగంగా ఆస్ట్రేలియాలోని ప్రముఖ యూనివర్సిటీల అధిపతులు, టాప్ కంపెనీల సీఈఓలు, నైపుణ్యాభివృద్ధి శాఖ మంత్రులతో సమావేశం కాబోతున్నాను. ఈ చర్చల ద్వారా మన రాష్ట్ర యువతకు ఉన్నత విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుకు ఒక మార్గం సుగమం చేయాలనేది నా సంకల్పం.అదే సమయంలో, అమెరికా టారిఫ్‌ల కారణంగా ఇబ్బందులు పడుతున్న మన సముద్ర ఉత్పత్తుల ఎగుమతిదారులకు అండగా నిలవాలనుకుంటున్నాను. వారికి కొత్త మార్కెట్లను అన్వేషించేందుకు ఆస్ట్రేలియన్ సీఫుడ్ అసోసియేషన్‌తో ప్రత్యేకంగా సమావేశమై చర్చిస్తాను. అలాగే, ఇక్కడ ఎంతో ఉత్సాహంగా ఉండే మన తెలుగు ప్రవాసులతో కూడా కాసేపు సమయం గడపనున్నాను. వారి ఆలోచనలు, సలహాలు నాకు ఎప్పుడూ కొత్త శక్తిని ఇస్తాయి.ఈ ఏడాది కూడా సీఐఐ రోడ్‌షో కారణంగా దీపావళిని ప్రయాణంలోనే జరుపుకోవాల్సి వస్తోంది. కానీ, ఈ పర్యటన విజయవంతమై కొన్ని ఆస్ట్రేలియా కంపెనీలు మన ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తే, మన ప్రజలకు అంతకంటే విలువైన పండుగ బహుమతి మరొకటి ఉండదు. అదే నేను కోరుకునే అసలైన పండుగ" అని లోకేశ్ వివరించారు.

## మా ప్రభుత్వం వచ్చాక బెండు తీస్తాం

డెవలప్మెంట్ కోసం కాంగ్రెస్‌లో చేరినట్టు చెబుతున్నారని ఎవరి డెవలప్మెంట్ కోసం వెళ్లాడని ప్రశ్నించారు.మరో రెండేళ్లలో తమ ప్రభుత్వం వస్తుందని అప్పుడు అన్నీ బయటకు వస్తాయని హెచ్చరించారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సంగతి తెలుసు, ఫహీ సంగతి తెలుసు అంటూ వ్యాఖ్యానించారు.అందరి జాతకాలు తెలుసని సుల్తాన్ పూర్ బయటకు వస్తుంది, ఘున్సిమియా గూడ బయటకు వస్తుందని అన్నారు. ఎవరెవరిని ఏం చేయాలో ఎవరెవరి సంగతి ఎలా చెప్పాలో.. ఎవరెవరి బెండు ఎలా తీయాలో అన్నీ తెలుసని హెచ్చరించారు. ఒకసారి అడ్డమారి గుడ్డిదెబ్బకు గెలిస్తే ఇంతలా ఎగిరితేట ఎలా అని ప్రశ్నించారు. మరోసారి కేసీఆర్ తెలంగాణకు సీఎం అవుతాడని, పాలన పట్టాలెక్కుతుందని ధీమా వ్యక్తం చేశారు. రేవంత్ సర్కార్ పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు కురిపించారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత ఏ మనిషి కూడా సంతోషంగా లేదని అన్నారు.నిన్న మొన్నటి వరకు గీతక్క, సీతక్క, సురేఖ అన్న తప్ప ఎవరూ సంతోషంగా లేరని చెప్పేవాడినని, కానీ ఇప్పుడు సురేఖ అక్క కూడా సంతోషంగా లేదని అన్నారు. వాళ్ల కూతురే ఏడ్చుకుంటూ సురేఖ అక్క సంతోషంగా లేదని చెబుతోందని అన్నారు. రాష్ట్రంలో రైతులు సంతోషంగా లేరని యూరియా దొరకడం లేదని, కరెంట్ రావడంలేదని, రైతుబంధు రావడం లేదని విమర్శించారు.సిరిసిల్ల జిల్లా కేంద్రం అయిన తరవాత భూముల ధరలు కూడా పెరిగాయని కానీ ఇప్పుడు మళ్లీ పడిపోయానని అన్నారు. ఎన్నికల ముందు రూ.31వేలు గజం అమ్మానని ఇప్పుడు రూ.19వేలకు గజం అమ్ముతున్నారని చెప్పారు. సెందులాపూర్ అనే గ్రామానికి వెళ్లి రైతులతో మాట్లాడానని కేసీఆర్ ఉన్నప్పుడు ఎకరం రూ.50 లక్షలకు అమ్మితే ఇప్పుడు రూ.21 లక్షలకు అమ్ముకునే పరిస్థితి వచ్చిందన్నారు. రాష్ట్రం మొత్తంలో ప్రజల ఆస్థి ఎంతలా కరిగిపోయిందో ఆలోచన చేయాలన్నారు2014 నుండి 2023 వరకు తెలంగాణ ఉజ్వల ప్రగతికి సజీవ తార్కాణం కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ కేటీఆర్ అన్నారు.ఓరుగల్లు అంటే ఒకప్పుడు ఆజం జాహీ మిల్లు అని తెలిపారు. పదివేల మందికి ఉపాధిని కల్పించిన మిల్లు మాత్రమే కాదని, వరంగల్, హన్మకొండ పట్టణాలకు విద్యుత్ వెలుగులను ప్రసాదించిన మిల్ అని పేర్కొన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో పాలకుల నిర్లక్ష్యానికి ఆజం జాహీ మిల్లు మూతపడిందని, స్వరాష్ట్రంలో ఓరుగల్లుకు పూర్వవైభవం తేవాలని మన బిడ్డలకు కొలువులు దొరకాలనే కేసీఆర్ తపనతో కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కుకు అంకురార్పణ జరిగిందన్నారు. ఆనాడు పడ్డ బీజం ఇప్పుడు క్రమక్రమంగా ఎదిగి వస్తున్నదని, వేలమంది స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తున్నదని తెలిపారు. ప్రస్తుతం గణేశా, గణేశా ఎకోస్పియర్, యంగ్‌వన్, కిటెక్స్ సంస్థలు తమతమ యూనిట్లను మొదలుపెట్టాయన్నారు.పార్టీ ఫిరాయింపులపై మరోసారి సుప్రీంకోర్టుకు వెళ్తామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ మొదటి దెబ్బ జూబ్లీహిల్స్‌లో కొట్టబోతుందన్న కేటీఆర్.. రెండో దెబ్బ రాజేంద్రనగర్ లేదా ఖైరతాబాద్‌లో కొడతాం. కడియం శ్రీహరి ఏ పార్టీలో ఉన్నాడో చెప్పుకోలేని దౌర్భాగ్యస్థితిలో ఉన్నాడు. దమ్ముంటే ఉప ఎన్నికకు రావాలి" అంటూ సవాల్ విసిరారు. "రెండేళ్ల తర్వాత బీఆర్ఎస్ అధికారంలోకి రాబోతుంది. కేసీఆర్ సీఎం కాబోతున్నారు. రాష్ట్రంలో ఉప ఎన్నికలు తథ్యం" అంటూ కేటీఆర్ జోస్యం చెప్పారు.ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై సుప్రీంకోర్టుకు వెళ్తామని మరోసారి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వీరిని కేటీఆర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌ను బీఆర్ఎస్ మొదటి దెబ్బ జూబ్లీహిల్స్‌లో కొట్టబోతుందని స్పష్టం చేశారు.రెండో దెబ్బ రాజేంద్రనగర్ లేదా ఖైరతాబాద్‌లో కొడుతామని తేల్చి చెప్పారు. కడియం శ్రీహరి ఏ పార్టీలో ఉన్నాడో చెప్పుకోలేని దౌర్భాగ్య స్థితిలో ఉన్నాడని మండిపడ్డారు. దమ్ముంటే కాంగ్రెస్ పార్టీ ఉప ఎన్నికకు రావాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఫిరాయింపు ఎమ్మెల్యేల స్థానాల్లో ఉప ఎన్నికలు తథ్యమని స్పష్టం చేశారు. రెండేళ్ల తర్వాత బీఆర్ఎస్ అధికారంలోకి రాబోతుందని.. కేటీఆర్ మళ్ళీ ముఖ్యమంత్రి కాబోతున్నాడని ధీమా వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎవరెవర్ని ఏం చేయాలో, ఎవరి బెండ్ ఎలా తీయాలో, తీసి తీరుతామని హెచ్చరించారు. ఎవరెవరు ఏం చేస్తున్నారన్న అందరి జాతకాలు తనకు తెలుసని.. లెక్కలన్ని తేలుస్తామని స్వీట్ వార్నింగ్ ఇచ్చారు.

## పథకాల లబ్ధిదారులను తగ్గించాలనేది చంద్రబాబు లక్ష్యం

పార్టీ దివ్యాంగుల విభాగం రాష్ట్ర కమిటీ, అన్ని జిల్లాల అధ్యక్షుల ఆత్మీయ సమావేశం జరిగింది. పార్టీ ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి, మాజీ మంత్రి మేరుగ నాగార్జున, దివ్యాంగుల విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పులిపాటి దుర్గారెడ్డి, దివ్యాంగుల విభాగం నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి.. ఆయన ఏమన్నారంటే..దివ్యాంగులకు సంబంధించిన ప్రతి సమస్యపై వైఎస్ జగన్ క్షుణ్ణంగా తెలుసుకుంటూనే ఉన్నారు. వైఎస్ జగన్ హయాంలో నిస్సహాయులుగా ఉన్న వర్గాలకు, దివ్యాంగులకు సమాన హక్కులు కల్పించడం, అంతిమంగా దివ్యాంగులకు ఎలా లబ్ధిచేయాలని తపించారు. సాంకేతిక కారణాలతో దివ్యాంగులను ఇబ్బంది పెట్టకుండా, నిబంధనలు సరళీకృతం చేయాలని, అవసరమైన సవరణలు చేశారు. క్యాలెండర్ పెట్టుకుని జగనన్న పాలనలో ఏ నెలలో ఏం వస్తుందని సంక్షేమ లబ్ధిదారులకు హక్కుగా లభించేలా చేశారు.పాలన అంటే ఒక సార్ధకత దానిని నాడు వైఎస్సార్.. ఆ తర్వాత వైఎస్ జగన్ హయాంలో చూశారు. అసమానతలు తొలగించి రాజ్యాంగ స్ఫూర్తిని అమలు చేసింది వైఎస్ జగన్ పాలనలోనే. మానవత్వంతో పాలన సాగించడం అనేది చూశాం. వైఎస్సార్‌సీపీ అనేది ప్రజల్లో నుంచి వచ్చిన పార్టీ కాబట్టి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముందుకెళుతుంది. వైఎస్ జగన్ పాలనకు పూర్తి వ్యతిరేకంగా చంద్రబాబు పాలన సాగుతుంది. ఏ రకంగా వడపోసి సంక్షేమ పథకాల లబ్ధిదారులను తగ్గించాలనేది చంద్రబాబు లక్ష్యం. చంద్రబాబు సంక్షేమం అంతా తన కోసం, అయిన వారికే తప్ప నిజమైన లబ్ధిదారులకు కాదు. ఎల్లో మీడియా, ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీలు చంద్రబాబు చేతిలో ఉన్నాయి.ఊత కర్రల సాయంతో కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు. దివ్యాంగుల విషయంలో చంద్రబాబు రాక్షసంగా వ్యవహరిస్తున్నారు. దివ్యాంగులకు ఇచ్చే పింఛన్లలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. సామాజిక భద్రత అనేది లేకపోతే పేద వర్గాలు ఏమవ్వాలి. దివ్యాంగులకు పింఛన్లు అవసరమా అనే చర్చ లేవనెత్తారు చంద్రబాబు. దానికి ఎల్లో మీడియా బాకా ఊదుతోంది. రీవెరిఫికేషన్ పేరుతో దివ్యాంగులను వేధిస్తున్నారు. వికలాంగుల విషయంలో జగన్ ఏనాడు పార్టీలు చూడలేదు. వారికి ఎలా చేయూత ఇవ్వాలి, వారు ఆత్మగౌరవంతో ఎలా బతకాలి అని ఆలోచించారు. వైఎస్ జగన్ పాలన ఈ ఐదేళ్ళు కొనసాగి ఉంటే ఒక కొత్త జనరేషన్ తయారయ్యేది. ఒక మంచి వ్యవస్థలను జగన్ రూపొందిస్తే.. చంద్రబాబు దానిని కుప్పకూల్చారు.వైఎస్ జగన్ పాలనలో నాడు-నేడు పేరుతో స్కూల్స్ అభివృద్ధి జరిగితే ఇప్పుడు ఏం జరుగుతుంది. కురుపాం, తురకపాలెం ఘటనలే ఇందుకు నిదర్శనం. ఇది క్రిమినల్ నెగ్లిజెన్స్ కాదా.? ప్రభుత్వం దృష్టికి ఇవి రాలేదా..? ఇవి వైఫల్యాలు కావా..? పాలన అనేది ఒక యజ్ఞంలా వైఎస్ జగన్ భావించారు. వైఎస్ జగన్ సంక్షేమ పథకాల డెలివరీ పెడితే చంద్రబాబు లిక్కర్ షాప్‌లు, బెల్ట్ షాపులు పెట్టి లిక్కర్ డెలివరీ చేస్తున్నారు. పోలీస్ వ్యవస్థను కూడా రెడ్ బుక్ పేరుతో నాశనం చేశారు. మళ్ళీ అధికారం రాదని తెలిసి చంద్రబాబు ఆయన కుమారుడు బరితెగించి వ్యవహరిస్తున్నారు.

## రాష్ట్రంలో గాలి కాలుష్యం

స్థానిక ఎమ్మెల్యే గద్దె రామమోహన రావుతో కలిసి స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ గాలి కాలుష్యం వల్ల శ్వాసకోశ వ్యాధులు,గుండె సంబంధిత రోగాలతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. గాలి కాలుష్యం తగ్గింపునకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ప్రజా రవాణాను ప్రోత్సహించాలని, చెట్లను నాటడంతో పాటు సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని నారాయణ సూచించారు.రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో ఇంటింటికీ కుళాయి ద్వారా మంచి నీరు అందిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. సూపర్ జీఎస్టీ వల్ల రాష్ట్రానికి 8 వేల కోట్లు నష్టం జరుగుతున్నా ప్రజల కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. "కూటమి ప్రభుత్వం మున్సిపాలిటీల్లో డ్రింకింగ్ వాటర్, పారిశుద్ధ్యం, డ్రైనేజీలు, రోడ్లకు అధిక ప్రాధాన్యం ఇస్తుంది. సూపర్ జీఎస్టీ లో సోలార్ విద్యుత్ పై జీఎస్టీ భారీగా తగ్గించారు. గత ప్రభుత్వం కేంద్ర నిధులకు రాష్ట్ర వాటా ఇవ్వకపోవడం తో అభివృద్ధి పనులు మధ్యలోనే నిలిచిపోయాయి." అని మంత్రి నారాయణ పేర్కొన్నారు.పిఠాపురం మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత వర్మ గురించి తాను అలా అనలేదని మంత్రి నారాయణ వివరణ ఇచ్చారు. తన మాటలను వక్రీకరించారని ఆయన పేర్కొన్నారు. వర్మతో కలిసి ఆయన నిన్న విశాఖలో పర్యటించారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. పిఠాపురంలో సమస్యలు జీరో చేశామనే తన వ్యాఖ్యను, వర్మను జీరో చేశామంటూ వక్రీకరించి వైరల్ చేయడం వారి దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. తన వ్యాఖ్యలను వక్రీకరించడం దురుద్దేశపూరితమని ఆయన స్పష్టం చేశారు. ఎన్డీఏలో ఎలాంటి విభేదాలు లేవని, అన్ని పార్టీలు సమన్వయంతో ముందుకు సాగుతున్నాయని ఆయన చెప్పారు.మాజీ ఎమ్మెల్యే వర్మ మాట్లాడుతూ, పిఠాపురం నియోజకవర్గంలో ఎలాంటి అంతర్గత విభేదాలు లేవని తెలిపారు. "పేటీఎం బ్యాచ్ చేసే ప్రచారాలను పట్టించుకోవాల్సిన అవసరం లేదు" అని ఆయన వ్యాఖ్యానించారు. బీసీ రిజర్వేషన్ల పెంపు పేరిట కాంగ్రెస్, బీజేపీ డ్రామాలు ఆడుతున్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. బీసీ రిజర్వేషన్లకు కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్ మద్దతు ఇస్తుంటే... మరి ఆపుతున్నదెవరు? అని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. ఆరు సార్లు జనాభా లెక్కింపు చేపట్టిన కాంగ్రెస్.. ఏనాడూ బీసీ గణన చేయలేదని, బీజేపీ సైతం నాలుగేళ్లుగా జనగణన వాయిదా వేస్తూ వస్తోందని ధ్వజమెత్తారు. ఆ రెండు పార్టీలు.. బీసీలపై కపట ప్రేమను నటిస్తున్నాయని మండిపడ్డారు. జిత్నా అబాదీ, ఉత్నా హక్ (మేమెంతో.. మాకంత) అని నినదించే రాహుల్‌గాంధీ పార్లమెంట్ లో ప్రైవేటు బిల్లును ఎందుకు పెట్టడం లేదు?

## నయా నరకాసురులకు గుణపాఠం చెప్పాలి

"ఈ నరకాసురులు మారీచుల్లాంటివారు. రూపాలు మార్చుకొంటూ- తమను ఓడించారనే అక్కసుతో.. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, అశాంతి రేకెత్తించే కుట్రలకు దిగుతున్నారు. కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండి.. ఇలాంటి నయా నరకాసురులకు, వారి అనుచర గణానికి ఎప్పటికప్పుడు గుణపాఠం చెప్పాలి. ఆడపడుచులు సత్యభామ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి. ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దీపావళిని పర్యావరణహితంగా చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నా." అని పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.దీపావళి పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన పరోక్షంగా రాజకీయ ప్రత్యర్థులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'నయా నరకాసురులను' ప్రజలు ప్రజాస్వామ్య యుద్ధంలో ఓడించారని, అయితే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.తెలుగు ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు! దీప కాంతులతో శోభాయమానంగా... సంప్రదాయబద్ధంగా నిర్వహించుకొనే పండుగ దీపావళి. తెలుగు ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు. మన భారతదేశంలో చేసుకొనే ప్రతీ పండుగకీ ఒక పరమార్థం ఉంది. మనకు జీవన శైలిని నేర్పుతుంది. చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని నిర్వహించుకుంటాం. దీపావళి స్ఫూర్తితో నయా నరకాసురులను ప్రజాస్వామ్య యుద్ధంలో ప్రజలందరూ కలసి ఓడించారు. ఈ నరకాసురులు మారీచుల్లాంటివారు. రూపాలు మార్చుకొంటూ వస్తారు. తమను ఓడించారనే అక్కసుతో.. ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, అశాంతి రేకెత్తించే కుట్రలకు దిగుతున్నారు. కాబట్టి అందరూ అప్రమత్తంగా ఉండి.. ఇలాంటి నయా నరకాసురులకు, వారి అనుచర గణానికి ఎప్పటికప్పుడు గుణపాఠం చెప్పాలి. ఆడపడుచులు సత్యభామ స్ఫూర్తిని అందిపుచ్చుకోవాలి. ఈ వేడుకల్లో టపాసులు కాల్చేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. దీపావళిని పర్యావరణహితంగా చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నాను" అంటూ పవన్ కల్యాణ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అమిత్ షా మార్గదర్శకత్వంలో కేంద్ర సంస్థలు మావోయిస్టు నిర్మూలనకే పరిమితం కావడం లేదు. అవినీతి, మాఫియా, ఉగ్రవాద సంబంధాల నెట్‌వర్క్‌ను సైతం వెలికి తీస్తున్నాయి.దేశ భద్రతకు ముప్పుగా పరిగణించే వాళ్లు ఎవరైనా సరే తప్పించుకోలేరు. కరుణ లేకుండా కఠిన చర్యలు తీసుకోబోతున్నాయి. ఎంత పెద్ద వారైనా సరే అంతర్గత భద్రత విషయంలో రాజీ లేదు. మావోయిస్టుల వైపు నిలబడే వారెవరైనా సరే పడిపోక తప్పదు అంటూ వ్యాఖ్యలు చేశారు. దీంతో, ఆయన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఇదే సమయంలో మోస్ట్ వాంటెడ్ మావోయిస్ట్ హిడ్మా కర్రెగుట్టల నుంచి తెలంగాణ వైపు వెళ్లినట్లు ఆయన అనుచరుడు పోలీసులకు తెలిపినట్లు వచ్చిన వార్త కథనాన్ని కూడా ఇవాళ బండి సంజయ్ పోస్టు చేయడం సంచలనంగా మారింది.ఇదిలా ఉండగా.. మావోయిస్టులతో తెలంగాణ ప్రాంతానికి చెందిన పలువురు రాజకీయ నాయకులకు సంబంధాలు ఉన్నాయని ఇటీవల సరెండర్ అయిన మావోయిస్టు అగ్రనేత మల్లోజుల తెలిపిన విషయం ఇపుడు సంచలనంగా మారింది. అసలు మావోయిస్టులతో సంబంధాలున్న నాయకులు ఎవరా? అని చర్చ మొదలైంది. ఒకవేళ ఈ పేర్లు బహిర్గతమైతే పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనే విషయం ఆసక్తికరంగా మారింది.

# డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో సిక్స్ ఏ సైడ్ హ్యాండ్ బాల్ రాష్ట్ర స్థాయి సెలక్షన్స్

- గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేసిన కళాశాల
- సెక్రెటరీ డాక్టర్ దాంశెట్టి బాల సురేష్ బాబు , కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టిసుధీర్ నాయుడు

**కావలి : గాయత్రి వార్తలు**
**కిషోర్ రిపోర్టర్ దాసరి**

సిక్స్ ఏ సైడ్ హ్యాండ్ హ్యాండ్ బాల్ పురుషులు మరియు మహిళలు డీబీఎస్ ఇంజనీరింగ్ కాలేజ్ కళాశాలలో అక్టోబర్ 19వ తేదీన కళాశాలలో చాలా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కళాశాల సెక్రెటరీ దామిశెట్టి బాల సురేష్ బాబు , కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు పాల్గొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి స్త్రీలు మరియు పురుషులు క్రీడాకారులు వివిధ జిల్లాల నుండి పాల్గొన్నారు. ఈ పోటీలు డీబీఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ పోటీ తత్వంతో ఆడినప్పుడే క్రీడల్లో విజయాలను సిద్ధం చేసుకోవచ్చని స్పష్టం చేశారు. క్రీడాకారులు క్రీడల్లో నైపుణ్యాన్ని పెంచుకోవడం ద్వారా, క్రీడల్లో సత్తా చాట వచ్చున్నారు. గ్రామీణ ప్రాంత యువతి యువకులు చక్కటి ప్రదర్శన ద్వారా జాతీయస్థాయి ఎదగాలని ఆయన కోరారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమి గెలుపుకు నాంది కాగలదన్నారు. ఈ సిక్స్ ఏ సైడ్ హ్యాండ్ బాల్ నిర్వహించిన రాష్ట్ర కార్యదర్శి టి సురేష్



ప్రెసిడెంట్ కె బాలాజీ నిర్వహించడంలో సహకరించారు. అలాగే టోర్నమెంట్ డెవలప్మెంట్ సెక్రెటరీ దామోదర్ రెడ్డి , కళాశాల పిడి దాసరి శివసాగర్ కుమార్ , పాల్గొని ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గెలుపొందిన క్రీడాకారులకు కళాశాల మేనేజ్మెంట్ పురుషులు విభాగంలో ఫస్ట్ ప్లేస్ కర్నూల్, రెండో ప్లేస్ కడప, మూడో ప్లేస్ నంద్యాల, మహిళల విభాగంలో ఫస్ట్ ప్లేస్ కడప, రెండో ప్లేస్ నంద్యాల, మూడో ప్లేస్ నెల్లూరు విజేతలగా నిలిచిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జి రమేష్ బాబు , అనిల్, సంజయ్, కోచులు మేనేజర్లు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు

- డా చంద్రప్ప

**శ్రీకాళహస్తి,గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : మునిరత్నం**




దీపావళి పర్వదినాన్ని దేశ ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపి సుఖశాంతులను ప్రసాదించాలని తిరుపతి జిల్లా బీజేపీ మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప ఆకాంక్షించారు. సోమవారం జరగనున్న దీపావళి పండగను పురస్కరించుకొని ఆయన ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి పండగ దుష్టశక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీక. ఈ రోజున లక్ష్మీ, సరస్వతీ దేవతల పూజలు నిర్వహించి కుటుంబ సభ్యులతో కలసి ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకోవాలి అని పేర్కొన్నారు. బాణసంచా కాల్చే సమయంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించే టపాసులను మాత్రమే వినియోగించాలని ఆయన సూచించారు. ప్రజలు తమ తమ రంగాలలో మరింత ఉత్సాహంతో ముందుకు సాగి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ప్రతి భారతీయుడు స్వదేశీ టపాకాయలను వినియోగించి, కాలుష్య రహిత దీపాలతో పండుగ జరుపుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మన సంస్కృతి, సాంప్రదాయాలకు అనుగుణంగా పర్యావరణహిత దీపావళి జరుపుకుందాం అని డాక్టర్ చంద్రప్ప సూచించారు.

# దీపావళిని ఆనందంగా, సురక్షితంగా జరుపుకుందాం

- సీఐ తిమ్మయ్య సూచన

**తొట్టంబేడు, గాయత్రి వార్తలు:**
**రిపోర్టర్ : మునిరత్నం**

మండలంలోని ప్రజలు తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషభరితంగా, సురక్షితంగా దీపావళి పండుగను జరుపుకోవాలని బి.ఎన్ కండ్రిగ సర్కిల్ ఇన్స్పెక్టర్ తిమ్మయ్య కోరుకుంటూ, ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి మీ జీవితాల్లో వెలుగులు నింపాలని, ఆనందం, ఆరోగ్యం, సుఖశాంతులను ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని సీఐ తిమ్మయ్య తెలిపారు. అతను మాట్లాడుతూ, వాతావరణ కాలుష్యం మరియు శబ్ధ కాలుష్యం తగ్గించే విధంగా పర్యావరణానికి మేలు చేసే టపాకాయలనే వినియోగించాలనీ, పిల్లలు బాణాసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలనీ సూచించారు. సురక్షితమైన దీపావళి ప్రతి ఇంటిలో ఆనందానికి ప్రతీక కావాలన్నారు. తగిన జాగ్రత్తలు పాటించి కుటుంబ సభ్యులతో కలసి ఈ పండుగను సాంప్రదాయ బద్ధంగా జరుపుకోండి అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



# ప్రతి కుటుంబంలో ఆనంద వెలుగులు నెలకొనాలి .. ప్రజలు దీపావళిని ఘనంగా నిర్వహించుకోవాలి ..

- కావలి నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ..!

**కావలి : గాయత్రి వార్తలు**
**కిషోర్ రిపోర్టర్ దాసరి**

రాష్ట్ర,జిల్లా మరియు కావలి నియోజకవర్గం ప్రజలందరికీ కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , సీఎం చంద్రబాబు నాయుడు ,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,మంత్రి లోకేష్ నాయకత్వంలో ఈ దీపావళి విజయానికి ప్రతీక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు..ప్రజలందరి జీవితాల్లో కష్టాల చీకట్లు తొలగిపోయి సంతోషాల వెలుగులు ప్రసరించాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు.టపాసుల వెలుగులతో, దీప కాంతుల జ్యోతులతో, సిరసంపద రాసులతో ఈ దీపావళి ప్రతి ఇంట సిరుల పంట కురిపించాలని కోరుకుంటున్నానన్నారు. అష్టలక్ష్మలు ప్రతి ఇంట్లో నెలవై సకల శుభాలను, ధైర్యాన్ని, స్థైర్యాన్ని, విజయాలను, సిరి సంపదలను, సుఖ సంతోషాలను



ప్రసాదించాలని, తెలుగింటి లోగిళ్లన్నీ దీప కాంతులతో వెలుగులీనాలని, ఈ దీపావళి మీ జీవితంలో వెలుగులు నింపాలని, సరికొత్త వెలుగులతో ప్రజల జీవితాలు మరింత ప్రకాశించాలని ఆకాంక్షించారు.

# ప్రజల కోసం నిరంతరం కృషి చేసే ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి దీపావళి శుభాకాంక్షలు

**శుభాకాంక్షలు తెలిపిన 16వ వార్డు మాజీ కౌన్సిలర్ బషీర్**

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 19, గాయత్రి వార్తలు :**

ప్రజల జీవితాల్లో వెలుగులునింపే దీపావళి పర్వదినం సందర్భంగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డికి 16వ వార్డు మాజీ కౌన్సిలర్ షేక్ బషీర్ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసేవలో ముందుండి నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా పయనించడంలో ఆయన కృషి, నిబద్ధత పండుగ వెలుగులు నింపుతుందని అన్నారు. ఈ దీపావళి సుధీర్ రెడ్డి జీవితంలో మరింత ఆనందం, ఆరోగ్యం, శాంతి, విజయాల వెలుగులు నింపాలని కోరుకున్నారు, ఆయన నాయకత్వంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం మరింత ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు. తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.



# దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**



తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రజలు, అధికారులు అనధికారులకుమహిళలకు నరక చతుర్దశి, దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మనిషి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని జరుపుకుంటున్నామని తెలిపారు.వెలుగుల కాంతులతో ఈ పండుగ జరుపుకుంటారని,భవిష్యత్ తరాలకి వారికి హిందూ సాంప్రదాయ మూలాలను మరిచిపోకుండా రేపటి తరాల వారికి తెలియజేయాలని కోరారు.అయితే టపాకాయ లు కాల్చే సమయం లో తగు జాగ్రత్త లు పాటించాలని సూచించారు.

# సేనాతో సేనాని కార్యక్రమం

- మనమందరం విజయవంత చేయాలి పేట బ్రదర్స్ మిత్ర బృందం

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**



జనసేన పార్టీ ప్రారంభించిన సేనాతో సేనాని, మన నేల కోసం కలిసి నడుద్దాం అనే కార్యక్రమాన్ని జనసేన పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారి ఆలోచన చాలా సంతోషకరం, మరియు ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర ప్రజలందరికీ కూడా అభివృద్ధి దిశగా ఉపయోగపడడమే కాకుండా, జనసేన పార్టీ నాయకులకు దీని ద్వారా నాయకత్వం పెరగడంతో పాటు , పవన్ కళ్యాణ్ గారి ఆశయాల కోసం బలంగా నిలబడే అవకాశం ఏర్పడుతుంది, కనుక ప్రతి ఒక్కరు బాధ్యతగా రిజిస్టర్ చేసుకుని మన రాష్ట్రం కోసం, మన ప్రకృతి కోసం కృషి చేయాలని ప్రతి ఒక్కరిని కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, మనీ, దినేష్, కల్లిపూడి వెంకటేష్, లక్ష్మణ్, మహేష్, నవీన్, చెంబేటి జానీ, ముని చంద్ర, సాయి , తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడిచేటి మురళి పార్థివ దేహానికి నివాళులర్పించిన దామోదరం రెడ్డి

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు**



కాంగ్రెస్ పార్టీ నాయకులు కుడిచేటి మురళి మరణ వార్త విన్న వెంటనే వారి పార్థివ దేహం వద్దకు చేరుకుని వారికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి.నివాళులర్పించిన వారిలో తిరుపతి జిల్లా యువజన అధ్యక్షులు సీతారాం, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, నాగరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాగృతి అధ్యక్షురాలకు భగవద్గీత అందజేసిన మునికృష్ణారెడ్డి


**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**



తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కుటుంబ సభ్యులతో శ్రీ కాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనానికి ఆదివారం ఇచ్చేశారు స్వామి అమ్మవార్ల దర్శన అనంతరం శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం మునికృష్ణారెడ్డి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత దంపతులకు కలంకారి వస్త్రముతో సత్కరించి భగవద్గీతను అందజేశారు ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత భగవద్గీతను అందుకొని ఎంతో ఆనందాన్ని వ్యక్తపరిచారు

# కోలా చేతులు మీదుగా కె.షణ్ముగ ప్రియకి రూ.10 వేలు నగదు బహుమతి

**శ్రీకాళహస్తి, గాయత్రి వార్తలు:**



600 మార్కులకు 590మార్కులు సాధించిన వెంకటగిరి మునిసిపల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థి కె.షణ్ముగ ప్రియకి 10 వేల రూపాయల నగదు బహుమతి ని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ చేతులు మీదుగా ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా కాపు వెల్ఫేర్ నేతలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కాపు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ కత్వ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిఠాయి వేణుగోపాల్,బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ నేతృత్వంలో 10000 రూపాయల చెక్కును అందజేయడం జరిగిందన్నారు.రాబోయే రోజుల్లో చదువుకునే విద్యార్థులకు అన్ని విధాలుగా ముందుంటానని భరోసా ఇస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కిషోర్, సూర్య ప్రకాష్, భాను ప్రకాష్, షణ్ముగ, నీలకంఠం, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.

**- మల్టీ పర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి**

**అక్టోబర్ 19, గాయత్రి వార్తలు**
మండల కేంద్రంలోని రాయల్ ఫంక్షన్ హాల్ ఆదివారం రోజున తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ 4 వ జిల్లా మహా సభలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు చిక్కుల శ్రీను జెండా ఎగురవేసి మహా సభలను ప్రారంభించారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండ్ల అప్పిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మహా సభలో అప్పిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కార్మికులకు ఎన్నికల ముందు సమ్మె కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని, కార్మికులకు ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి వాగ్దానాలు అన్ని విస్మరించి పంచాయతీ కార్మికుల పొట్ట కొడుతున్నారని,కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని, ప్రజాపాలన ప్రభుత్వంలో కార్మికులు పస్తులు ఉండాలానని పంచాయతీ కార్మికులకు సకాలంలో జీతాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతి నెల గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని




డిమాండ్ చేశారు. కార్మికులందరిని పర్మినెంట్ చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5 లక్షలు నిర్ణయించి ఇవ్వాలని, కనీస వేతనం 26 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని, ఇఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, కార్మికులపై అధికారుల వేధింపులు వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ నెల 24 వ తేదీన గార్ల మండలంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పిట్టల అర్జున,సిఐటియు మండల కన్వీనర్ నిమ్మల మధు,దమ్మపేట మండల కన్వీనర్ రఘు,చిక్కుల శ్రీను, యాదగిరి వెంకటప్పయ్య, గంటా శ్రీనివాసరావు, పోడియం వినోద్,సోడెం కన్నారావు పాల్గొన్నారు.

# మంత్రి జీ.కిషన్ రెడ్డికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన వాసన్ ఐ కేర్ డాక్టర్స్

**అక్టోబర్ 19, గాయత్రి వార్తలు**
వాసన్ ఐ కేర్ డాక్టర్ కె. రతన్ కుమార్, నవీన్, కిషన్, ప్రసాద్ లు కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి జీ. కిషన్ రెడ్డిని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరిస్తూ, బహుమతులను బహుకరిస్తూ, దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, వాసన్ ఐ కేర్ డాక్టర్స్ కు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వాసన్ ఐ కేర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి సేవలను అభినందిస్తూ, దీపావళి పండుగ సందర్భంగా బాణాసంచా కాల్చే సమయంలో




తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవలను వాసన్ ఐ కేర్ ఆధ్వర్యంలో ప్రజలకు అందించాలని ఆకాంక్షిస్తున్నట్లుగా తెలిపారు.

# దుష్ట శిక్షణ, శిష్ఠ రక్షణకు ప్రతీక దీపావళి...

**- జగత్తిని జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళి...**
**- ప్రతి ఇంటా ఆనంద దివ్వెలు వెలగాలి...**
**- ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు..**
**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**అక్టోబర్ 19, గాయత్రి వార్తలు**
దీపావళి పండుగ దుష్ట శిక్షణకు, శిష్ఠ రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. నరకాసురుని ఆగడాలను భరించలేక దేవతలు శ్రీకృష్ణ సత్యభామలను ఆశ్రయించగా, సత్యభామ సమేతంగా శ్రీకృష్ణుల వారు ఆశ్వయుజ చతుర్థి నాడు యుద్ధంలో నరకాసురుని వధించి లోకానికి వెలుగులు నింపారన్నారు. నరకాసురుని అంతమొందించిన చతుర్థశిని నరకచతుర్దశి గా సంతోషంగా ప్రజలు జరుపుకుంటారన్నారు. జ్ఞానానికి, ఆనందానికి, వికాసానికి, విజయానికి ప్రతిరూపం దీపావళి అని అన్నారు. జగత్తును జాగృతం చేసే చైతన్య దీప్తుల శోభావళిగా దీపావళి నిలుస్తోందన్నారు. ఎన్నో విజయోత్సవ చరిత్రలను కలిగిన దివ్య చరితావళి ఇది అని, ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం, సకల శుభాలు కలగాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఇంటా ఆనందపు కాంతులు వెదజల్లాలని, అజ్ఞానాంధకారాలు తొలగి విజ్ఞాన దీప్తులు వెలగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉప్పల్ ప్రజలందరికీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హృదయపూర్వకంగా దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# దీపావళి పండుగ సందర్భంగా స్వీట్స్ అలానే దీపాంతలు పంపిణీ

**అక్టోబర్ 19, గాయత్రి వార్తలు**



దీపావళి పండుగ సందర్భంగా లక్ష్మీపేట్ చిన్నారావు ఆధ్వర్యంలో మూసాపేట్ డివిజన్ గాంధీ బొమ్మ దగ్గర మహిళా సోదరి మనులకు స్వీట్స్ మరియు దీపాంతలు పంపిణీ చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన టి పి సి సి ఉపాధ్యక్షులు మరియు కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సమాజం కోసం చిన్నారావు తన వంతు పేద ప్రజలకు స్వచ్ఛందంగా పనిచేయడం, పేదలకు అవసరమైన సహాయం చేయడం వంటివి చేస్తున్న ప్రతి చిన్న పని అభినందియం అని అలాగే కాంగ్రెస్ పార్టి సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలాగా చూసే బాధ్యత కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు ఉందన్నారు .ఈ కార్యక్రమం లో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కాంగ్రెస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, తూము రజిని కాంత్, సప్పిడి భాస్కర్, ఎండీ చున్ను పాషా, తూము కొండల్, తూము సంతోష్, జోజమ్మ, పాషా, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

**- ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మహమ్మద్ సుల్తాన ఉమర్.**

**అక్టోబర్ 19, గాయత్రి వార్తలు**
మానవ జీవితంలో చీకటి అనే అజ్ఞానం తొలగించి జ్ఞానము అనే వెలుతురు నింపేదే దీపావళి పండుగ యొక్క ప్రాధాన్యత అని సోషల్ రిఫార్మేషన్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తానా ఉమర్ అన్నారు. దీపావళి పండగ పిల్లలు యువతులు కుటుంబ సభ్యులందరూ సంతోషంగా జరుపుకోవాలని దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీపావళి అంటేనే దీపాల వరుస అని, చుట్టూ ఉన్న చీకటిని ప్రాలదొలి వెలుతురును నింపడానికి సంకేతంగా దీపావళి పండుగను నిర్వహిస్తారు. అలాగే దీపావళి పండుగ రోజు పిల్లలు యువకులు పెద్ద ఎత్తున బాణాసంచా, టపాకాయలు కాలుస్తుంటారని, వాటిని కాల్చేటప్పుడు అగ్ని ప్రమాదాలు జరుగుతుంటాయని అలాంటి ప్రమాదాలు జరగకుండా తాగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.దీపావళి పండుగ కుటుంబ సభ్యులందరూ ఉల్లాసంగా సంతోషంగా కన్నుల పండుగగా జరుపుకోవాలన్నారు.బాణాసంచా కాల్చేటప్పుడు తల్లిదండ్రులు పిల్లలను గమనించాలన్నారు. పిల్లలు టపాసులు కాల్చే సమయంలో సింథటిక్ దుస్తులు కాకుండా కాటన్ దుస్తులు ధరించాలన్నారు. కాలికి చెప్పులు లేదా బూట్లు ధరించాలి. క్రాకర్, బాణాసంచా చేతిలో పట్టుకుని కాల్చకుండా, సురక్షితమైన దూరం పాటించాలన్నారు. కాల్చిన లేదా సగం కాలిన టపాసులను ముట్టుకోకూడదు. వాటిపై నీరు పోసి పారేయాలి. గడ్డివాములు, గుడిసెల దగ్గర అస్సలు పటాకులు పేల్చకూడదు. ఇలా తగు జాగ్రత్తలు తీసుకుంటూ దీపావళి పండుగను ఇంటిల్లిపాది ఆనందోత్సవాలతో నిర్వహించుకోవాలని




వారు సూచించారు.

# శ్రీ లక్ష్మీ శ్రీనివాస ఫైర్ వర్క్స్

**- హెూల్సేల్ రేట్లకే రిటైల్గా లభించును**
**- సాయిబాబా గుడి ప్రక్కన**
**- ప్రో..అత్యం రాంబాబు,సాయి**

**అక్టోబర్ 19, గాయత్రి వార్తలు**
మండల కేంద్రంలోని సాయిబాబా గుడి దగ్గర అత్యం రాంబాబు, అత్యం సాయి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ శ్రీనివాస ఫైర్ వర్క్స్ షాప్ ను ఏర్పాటు చేయడమైనది. హెూల్సేల్ రేట్లకే రిటైల్గా లభించును. దీపావళిని మీ కుటుంబ సభ్యులు ఆనందంగా జరుపుకోవాలని, మండల కేంద్రంలో గల శ్రీ లక్ష్మీ శ్రీనివాస ఫైర్ వర్క్స్ షాప్ ను




సందర్శించి, మీకు కావాల్సిన అన్ని టపాసులు బాంబులు చిన్నపిల్లలకు ఈ రకమైన దీపావళి సామాగ్రి లభించడం జరుగుతుందని, ఈ నెల 20, 21 వరకు అన్ని దీపావళి టపాసులు లభిస్తాయి అని స్థానిక వర్తకులు అత్యం రాంబాబు,అత్యం సాయి తెలిపారు. కావున మండల ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోగలరు.

# "కీర్తి క్రియేషన్స్ డిజిటల్ స్టూడియో" ప్రారంభిన్చిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి

**అక్టోబర్ 19, గాయత్రి వార్తలు**
శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నల్లగండ్ల మెయిన్ రోడ్ లో విజయ్ అధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కీర్తి క్రియేషన్స్ డిజిటల్ స్టూడియో ను గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ మనలోని భావాలకు భాష్యం చూపే కళ ఫోటోగ్రఫీ" అని, ప్రతి క్షణాన్ని అందంగా స్మృతులుగా నిలిపే ఈ కళ సమాజానికి ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. యువకులు సృజనాత్మక ఆలోచనలతో ముందుకు రావడం సంతోషకరమని, విజయ్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ కీర్తి క్రియేషన్స్ డిజిటల్ స్టూడియో మరిన్ని శాఖలకు విస్తరిస్తూ, ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ రంగంలో మైలురాయిగా నిలవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా యువత తమ ప్రతిభను సృజనాత్మకతతో మిళితం చేస్తూ స్వయం ఉపాధి మార్గాలను సృష్టించుకోవాలని, ఈ తరహా స్టార్టప్స్ ప్రోత్సాహకరమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో



రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్, సీనియర్ నాయకులు అరుణ్ గౌడ్, స్థానిక నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట మున్సిపాలిటీ కేంద్రంలో పర్యటించిన : ఎమ్మెల్యే జారే

**అక్టోబర్ 19, గాయత్రి వార్తలు**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మున్సిపాలిటీ కేంద్రంలో పర్యటించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ నిర్మాణంలో ఉన్న హై-లెవెల్ ఎలక్ట్రిసిటీ టవర్ వర్క్ పనులను పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సంబంధితులను ఆదేశించారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలోని టీవీ9 రిపోర్టర్ రవి కిరణ్ నాన్న రిటైర్డ్ టీచర్ లాజర్ అనారోగ్యం కారణంతో ప్రైవేట్ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ పొంది ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# షిరిడి నగర్ లో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్




**అక్టోబర్ 19, గాయత్రి వార్తలు**
124 కాలనీ డివిజన్ పరిధిలోని షిరిడి నగర్ లో డ్రైనేజ్ నాలా సంబంధించి సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ కాలనీ లో పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ షిరిడి నగర్ కాలనీ లో ఓపెన్ నాలా కు రిటైనింగ్ వాల్ కొంతమేర పెండింగ్ ఉందని సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలో రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. కాలనీ వాసులు కాలనీ అసోసియేషన్ ఆఫీస్ నిర్మించుకుంటామని కార్పొరేటర్ కి తెలియచేయగా సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ అసోసియేషన్ ఆఫీస్ నిర్మాణం కొరకు తగిన సాయం చేస్తానని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో శిరిడి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ప్రెసిడెంట్ సిహెచ్ శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ అమరేందర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ మూర్తి, ట్రెజరర్ ప్రవీణ్ సింగ్, సభ్యులు చంద్రమౌళి, ప్రకాష్, ఉదయ్ కిరణ్, సాయిబాబా, రాజేష్, సురేష్ బాబు, రమేష్, రాంగోపాల్, ఆనందబాబు , మూల్చంద్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.